# త్యాగం

'శివాని'



తలకొట్టేసినంత పనైంది నాకు, వనజ అన్నమాటలకు. ఎవరిచేతనూ, ఏ సమయంలోనూ మాట పడని నేను — ఈ రోజున వనజచేత జీవితంలో మొదటిసారిగా అన్పించుకున్నాను. మరో క్షణం అక్కడ నిలువ బుద్ధిపుట్టలేదు. విసురుగా రెండేసి మెట్లకొక అంగ చొప్పున వేసుకుంటూ మేడ మీది నా గదిలోకి చేరి, తలుపులు బిడాయించి, ఫాన్ ఆన్ చేసి మంచం మీద వాలాను. కానీ అక్కడా స్థిరంగా పడుకోలేక పోయాను. కాసేపు అటూ ఇటూ దొర్లాను. మనసంతా అల్లకల్లోలంగా అయింది. కొంచెంసేపు ఎక్కడైనా తిరిగి వస్తే బాగుంటుందేమో నన్పించింది. ఆ ఆలోచన రావటంఆలస్యంగా నిముషాల మీద తయారై జోళ్ళు వేసుకుని బయల్దేరాను.

అప్పుడు సాయంత్రం ఆరున్నర అయింది. వేసవికాలపు ఎండ తగ్గినా, వేడిగాడ్పులు ఇంకా తగ్గలేదు. గాలి వెచ్చగా చెంపలను తాకింది. వీధి మలుపులో సీటుమీద కాళ్ళేసుకుని దర్జాగా పడుకున్న రిక్షావాడు నన్ను చూస్తూనే, గబగబా రిక్షాదిగి 'రిక్షా కావాలామ్మా?' అని అడిగాడు సవినయంగా.

— 'అక్కర్లేదయ్యా! కావాలంటే నేను పిలుస్తాలే' విసుగ్గా అన్నాను. అసలే నా మనసు వనజ అన్నమాటలకు కుతకుతలాడి పోతూంది అవమానంతో. రిక్షావాడు క్షణ కాలం తెల్లబోయి, సర్దుకొని, యధాస్థానంలో ప్రవేశించాడు.

ఏదైనా పార్కులోకి వెళ్ళి కూచుందామని ఆలోచన. ఆ ఉద్దేశ్యంతోనే పార్కుకేసి నడక సాగించాను. పార్కు రకరకాల జంటలతో అనేక విధాలుగా అలంకరించుకున్న స్త్రీ పురుషులతో సందడిగా ఉంది. రేడియోలో ప్రసారం అయే సినిమా పాటలు మైక్ ద్వారా పెద్ద ధ్వనితో వినవస్తున్నాయి. ఎవరూ లేని చోట కూచొని సేద తీర్చుకుందామని అన్పించింది. ఎంత దూరం నడిచినా జనసమూహం లేని చోటు కన్పించలేదు. ఫామిలీతో వచ్చినవారు కొందరైతే, కేవలం జంటగా వచ్చిన వారు కొందరు. అత్యాధునికంగా ఆడవాళ్ళను మించి షోకులు చేసుకున్న స్టూడెంట్స్ ఫ్రెండ్స్‌తో ముచ్చటలాడుతూ ఒకచోట అంటూ కూర్చోకుండా పార్కు అంతా తమదే నన్నంత స్వేచ్ఛగా విహారం చేస్తున్నారు.

చాలా చివరగా ఎవరూ లేని చోట ఒక చెట్టు క్రింద కూర్చున్నాను. వనజ అన్న మాటలు తల్చుకుంటే నా కడుపులో దేవినంత బాధ కల్గుతూంది. అసలు దానికి నేను అక్క నన్న గౌరవం ఏ మాత్రమైనా కన్పరిచిందా? మాటకి మాట వప్పచెప్తుందా? ఎంత త్యాగం చేసి ... ఎంత కష్టపడీ...అదంతా వీళ్లకోసంగాదూ?

జరిగిన సంఘటన అంతా కళ్ళముందు మెదిలింది.

ఈరోజు పేపర్లో పి యు.సి. రిజల్ట్సు వచ్చాయని తెల్సింది. రామాన్ని హడావుడిగా పంపాను సైకిల్‌మీద, పేపర్ కోసం నా ఆత్రుతని అణుచుకోలేక వరండాలో ఈజీ చైర్ వేసుకుని కూర్చున్నాను రామం రాక కోసం ఎదురుచూస్తూ. అరగంట తర్వాత చెమటలు నురుగులు కక్కుకుంటూ సైకిల్ దిగి, పేపర్ నా చేతికి అందించి లోపలికి వెళ్ళిపోయాడు మౌనంగా.

వెంటనే పేపర్ నేలమీద పరచి నా అంచనా ప్రకారం ఫస్ట్ క్లాస్ లో చూశాను కుతూహలంగా. లేదు! వనజ నా ప్రక్కకు చేరి తన శక్తిని లెక్కవేసి ధర్డుక్లాస్‌లో లెక్కవేసి ధర్డుక్లాస్‌లో

చూస్తూంది. నేనూ చూశాను. అందు లోనూ లేదు. ఇద్దరం కల్సి సెకండుక్లాస్‌లో వెతికాం. కానీ ఫలితం శూన్యం· లోపలినుండి వస్తూన్న కోపాన్ని అదిమిపెట్టి ఉంచుకుని పార్టునుచూశాను, దాన్ని ప్రక్కకుతోసేసి. ఒక్కతెలుగు తప్ప అన్నింటిలోనూ తప్పింది. అణుచుకుంటున్న కోపం ఒక్కసారిగా పైకి ఎగిసిపోయింది.

'మొదటి సారయితే అనుకోవచ్చు పాపం అని. రెండోసారి తప్పటమేం రోగం? కుదురుగా కూర్చోని ఏ ఒక్కనాడైనా చదివిన పాపాన పోయావా? ఎంత సేపూ ఊళ్ళో ఏసినిమాలు ఆడుతున్నాయి? ఏ అమ్మాయి ఏవిధంగా అలంకరణ చేసుకుంది? ఏవేం నవలలు చదవటానికి మిగిలిపోయాయి? ఏఏ డిటెక్టివ్‌లు ఇంకా చదవాల్సి ఉన్నాయి? ఇవేగా ఆలోచనలు ఫస్ట్‌క్లాస్‌కోసం ట్రై చేస్తున్నప్పుడు అటువంటి పుస్తకాలు చదవవద్దని కేకలేశానా? నాకన్నుగప్పి మళ్ళీ మొదలుపెట్టి ఉంటావ్! లేకపోతే ఎందుకు తప్పాల్సి వచ్చింది?

'అయ్యో! అక్కయ్య ఎంతో త్యాగంచేసి మనకోసం కష్టపడి సంపాదిస్తూందే. బాగా చదివి పాసవుదాం అన్న భావం నీలో ఏకోశానైనా కల్గిందా? ఏపూట లోటు చెయ్యకుండా ఉండేసరికి బాగా వడితింటం అలవాటు చేసుకున్నారు. నాకష్టం శ్రమ ఏనాడైనా అర్థం చేసుకుంటేగా?

మార్కులు బాగా వస్తున్నయ్యా అంటే అన్నిటికి తలూపావు. పాఠాలు అర్థమౌతున్నాయా అంటే 'ఆ' అన్నావు అయినా నా ఆశకోసం, ఆశయంకోసం, ఎంతెంతో తగలేసి ట్యూషన్లు పెట్టించాను కానీ లాభం ఏమిటి? అన్నింటిలోనూ తప్పి కూర్చున్నావ్. ఈడబ్బు ఇంకెవడికైనా పోసిఉంటే హాయిగా కళ్ళకద్దుకు తీసుకుని ఫస్ట్‌క్లాసులో పాసయ్యేవాడు...'

తల భూమివైపు వాల్చేసి ఏదేదో ఆలోచిస్తున్న వనజను చూసి కమాండింగ్ వాయిస్‌లో అన్నాను. 'సరే! జరిగి పోయిందేదో జరిగిపోయింది ఈసారైనా జాగ్రత్తగా చదివి పాసవ్వాలి. నీకోసమని మెడికల్ కాలేజీలో ఒకసీటు రిజర్వ్ చేయించి ఉంచాను. కాన్సిల్ చేసెయ్యమని ప్రిన్సిపాల్‌తో చెప్తాను. తప్పకుండా వచ్చే ఏడాదైనా నువ్వు మెడిసిన్‌లో చేరాలి.'

చటుక్కున తలఎత్తి 'నేనింక చదవనక్కా!' అంది నాకళ్ళల్లోకి సూటిగా చూస్తూ. కంఠం దాని స్థిరనిశ్చయాన్ని వెల్లడి చేస్తూంది.

ఉలిక్కిపడ్డాను. 'ఇంక చదవవా? ఏం?' ఆశ్చర్యంగా ప్రశ్నించాను. చేతిలో పేపర్ని మడతలు పెడ్తూ.

అది సమాధానం చెప్పకుండా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది. అయిదు నిమిషాలు గడిచిపోయినా జవాబు రాకపోయేసరికి విసుగ్గా రెట్టించాను.

'ఎందుకు చదవవ్? ఏం చేద్దామని చదవటం మానేస్తావే? ఇంట్లో కూచుని అంట్లు తోముదామనా?' నాకు తెలియకుండానే హేళన నాస్వరంలో పలికింది. అది తరచు నాకు అలవాటే. నేను ఏం మాట్లాడినా అధికార పూర్వకంగానూ, హేళనా పూర్వకంగానూ ఉంటుంది.

'కాదు పెళ్ళి చేసుకుందామని' అతి నిదానంగా జవాబిచ్చింది వనజ.

'పెళ్ళా ?' కొయ్యబారి పోయాను.

పందొమ్మిదేళ్ళు నిండని వనజ అప్పుడే పెళ్ళి ఆలోచనలు చేస్తూందా ? ఇప్పుడేమంత వయసుమించి పోయిందని ? ఎక్కడెక్కడి వాళ్ళు గ్రాడ్యుయేట్సుకాకుండా పెళ్ళిచేసికోవటంలేదు. మరి దీనికి పెళ్ళి పిచ్చి ఏమిటి ? ఏ ఆడదైనా సిగ్గువిడిచి నేను పెళ్ళిచేసుకుంటాను అని అడుగుతుందా ? నామటుకు నేను ఈనాటివరకు పెళ్ళిమాట తలపెట్టానా ?

నేను థర్డ్‌ఫారం చదివేరోజుల్లోనే అమ్మపోరు మొదలు పెట్టింది నాన్నని సంబంధాలు చూడమని. అప్పుడే పెళ్ళి ఏమిటని నాన్న అమ్మమాట కొట్టిపారేశారు. ఎస్సెల్సీ స్కూల్ ఫస్టున పాసయ్యాను. 'ఇంకా ఆలస్యం దీనికి పెళ్ళిచేద్దామ'ని తొందర పెట్టింది.

'ఏమ్మా పెళ్ళి చేసికుంటావా ?' అన్నారు నాన్న నవ్వుతూ.

'నాకు కాలేజీలో చేరాలని ఉంది నాన్నా!' అన్నాను తలవంచుకొని

'కాలేజీయా? సింగినాదమా ? చాల్లే. ఆపు. ఆపు.' అమ్మ అంతెత్తున ఎగిరి పడింది.

'తిడం చిత్రవోశాసి అమ్మా, నేను ఏఏ నక్షత్రాల్లో పుట్టామోగానీ, షష్టాష్టకాలులా ఇద్దరికి అసలు పడేదికాదు. ముఖ్యంగా చదువు విషయంలో. నేను రణపెంకెనని అమ్మకు నామీద బోలెడు కోపం. తనమాట లక్ష్యం చెయ్యనని అయిష్టం. ఏనాడూ వనజని, రామాన్ని ట్రీట్ చేసినట్లుగా నన్ను చెయ్యలేదు. అయినా నేను ఏమీ బాధపడలేదు. నా లక్ష్యానికి తను అడ్డురాకుండా ఉంటే అంతే చాలు అనుకునేదాన్ని. నామాట తప్పకుండా మన్నిస్తారని నాన్నమీద సైతం అమ్మకి కోపంలేక పోలేదు.

'నా కభ్యంతరం ఏదీలేదమ్మా ! నువ్వు ఏం చదువుతానన్నా నేను అడ్డుపెట్టను. పైగా ప్రోత్సహిస్తాను. చదువు అందరికీ లభ్యం అయే వరం కాదమ్మా ! ఆ చదువులతల్లి నిన్ను వరించింది. ఇల్లు తాకట్టు పెట్టి అయినా నిన్ను చదివిస్తాను.' అన్నారు నాన్న నిండుమనసుతో.

'ఆ. ఆ. అలాగే. ఇల్లు... ఆ తర్వాత వస్తువులు అన్నీ తాకట్టుపెట్టి చదివించండి. మిగతా పిల్లలు ఏమైపోతారు అన్నధ్యాస ఉంటేగా ?' అన్నది అమ్మ ఈసడింపుగా.

నాన్న దాన్ని లెక్కచెయ్యలేదు.

నాన్న అండ వుండగా నాకు భయం ఏమిటి? పి. యు సి. కాలేజీ ఫస్టున పాసయ్యాను. బి. ఎస్సీలో చేరాను.

ఎంతసేపూ నా పుస్తకాలు, నేను తప్పితే, మరో మనిషితో మాట్లాడి ఎరగను. స్నేహం అనేది తెలియదు. నాకు ఫ్రెండ్స్ ఉండాలి అన్న ఆలోచనగాని, వారితో అవసరంగాని రెండూ లేవు. స్నేహం ఏర్పరుచుకుంటే అనవసరంగా కాలయాపన అవుతుందేమో? చదువుకోవాల్సిన టైం సరిపోదేమో?

ఖాళీటైమ్‌లో లైబ్రరీలో కూర్చుని అక్కడ పుస్తకాలు పరిశీలించి, నా కవసరమైన విషయాలు నోట్‌బుక్‌లో రాసుకునే దాన్ని. అందరూ నన్ను 'ఒంటి పిల్లి రాకాసి' 'పుస్తకాల పురుగు' అని పేర్లు పెట్టినా, నేను అవేం పట్టించుకోలేదు. నేను బాగా చదువుతానని మంచి మార్కులు సంపాదించుకుంటానని వాళ్ళ ఏడుపు, అని నన్ను నేనే సమాధాన పరచుకున్నాను.

గ్రాడ్యుయేట్ అయ్యాక అమ్మ నా పెళ్ళిపురాణం మొదలు పెట్టింది. 'ఇంకా పెద్దచదువులు చదివిస్తే మరీ ఎక్కువ కట్నాలు పోసి పెళ్ళి చెయ్యలేం' అని.

ఈసారి నాన్నకంటే ముందు నేను విసుక్కున్నాను.

'ఏమిటమ్మా! అస్తమానూ పెళ్ళిపెళ్ళి అంటావ్? ఇప్పుడేం మునుకుపోయిందని ఇరవై ఏళ్ళు నిండకుండా పెళ్ళి చేసికోవాలి? నేను ఎమ్మెస్సీ పాసై, రీసెర్చి చేసి, విదేశాలకు వెళ్ళి...' తన్మయత్వంతో చెప్పుకుపోతున్న నా మాటలకు అపశకునంలా అమ్మ అడ్డుపడింది. 'చాలు చాల్లే. నిర్వాకం. పెళ్ళిచేసుకోకుండా ఏవేవో చేస్తుందిట. చూస్తా. అదీ ఎంతవరకూ జరుగుతుందో?'

'ఏం? ఎందుకు జరగదు? నా కన్నతల్లి విషయంలో అది అనుకున్నవన్నీ జరుగుతాయి. అందుకు అండగా నేను ఎప్పుడూ ఉంటాను. దానికున్నపాటి తెలివితేటలు అందరికీ ఉంటాయా? ఏదీ నీ కొడుకు విషయం చూడు. నీకూతురు సంగతి ఆలోచించు. ఒకొక్క క్లాసూ రెండేళ్ళు చదువుతూ. ఏనాటికైనా గ్రాడ్యుయేట్లు అవుతారా అన్న అనుమానం కలుగుతూంది' అన్నారు నాన్న ప్రేమగా నా తలని నిమురుతూ.

వనజని, రామాన్ని ఏమన్నా అమ్మ సహించదు. అందుకే విసురుగా వంటింట్లోకి వెళ్ళిపోయింది, సణుగుతూ.

ఆ సణుగుడు అంతా నా గురించేనని నాకు బాగా తెల్సు. పెద్దకూతుర్నైనా ఏ ఒక్కనాడూ తన మాటకు విలువ నివ్వలేదని, నా మాట నాదే తప్ప మరో విషయాన్ని ఆలోచించని పెంకె ఘటాన్ని అని, మిగతా ఇద్దరు పిల్లలకు లేని గారాబం నాకు దక్కిందని, దాన్ని అలుసు తీసుకుని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నానని ఇంకా ఏమేమో విషయాల మీద ఉన్నవీ, లేనివి ఊహించుకుని బాధపడ్తుంది. 'అనవసరంగా బాధపడ్తున్నావమ్మా ఈనాడు విదిలించుకుంటున్న నువ్వే, ఏనాడు నా పదువు ప్రతిష్టలను చూసి మురిసి పోతావ్' అని ఏనాడూ నేను అమ్మని సమాధాన పర్చలేదు. అందుకు ప్రయత్నించలేదు. అసలు అందుకు నా మనసు ఒప్పుకోదు

# త్యాగం

కూడ. ఒకళ్ళని చూసి జాలిపడటం, సాను భూతి చూపటం, ఓదార్చటం అనేవి నాకిష్టంలేని పనులు. ఏనాడూ తను ప్రేమగా పిలిచి, ఆప్యాయంగా తల నిమిరిన గుర్తులేదు. నేనూ ఎన్నడూ తనకి అమ్మ అనే గౌరవం ఇవ్వలేదు. కేవలం ఆవిడనే కాదు. తోబుట్టువులైన వనజని, రామాన్ని కూడ సరిగా చూసుకోలేదు. వాళ్ళు బాగా చదవరనే తేలిక భావం, ఏ విషయంలోను స్వంత అభిప్రాయాలు లేకుండా అస్తమానూ అమ్మ ఎలా చెప్తే అలా వింటారనే హేళన చూపానుగానీ, నా రక్తమే వాళ్ళలో ప్రవహిస్తూందని, వారూ నాలాటి వారేననే సమాన భావం

## జ్ఞాపకం ఉంచుకోండి!

బజార్లో దొరికే మసాలా పొడులు కొనుక్కునేకంటే ఇంట్లో చేసుకోవడం ఉత్తమం. కారప్పొడి, పసుపుపొడి, ధనియాలపొడి మొదలైనవి మనం చేసుకుంటే శుభ్రంగా ఉంటాయి.

కోపంలోనూ, ఆకలిగా ఉన్నప్పుడూ బజారు కెళ్ళ కూడదు. అనవసరమైనవన్నీ కొనడం జరుగుతుంది

కావలసిన సామాన్లు, ఎంతెంత కావలసిందీ కూడా ముందే లిస్టు రాసుకుని బజారుకి బయలు దేరాలి. లేకుంటే సగం టైము ఏం కావాలో తేల్చుకుందుకే అవుతుంది

ఉల్లిపాయ కంటనీరు పెట్టించి తీరుతుంది. కాని చిన్న డబ్బాల్లో పెట్టి ఫ్రిజిడేంబర్‌లో పెట్టిన ఉల్లిపాయ హాయిగా తరుక్కోవచ్చు. (ఎటొచ్చీ విడిగా మూత పెట్టకపోతే అన్నిటికీ పట్టేస్తుంది ఉల్లిపాయవాసన.)

వంటింట్లో డబ్బాలూ అవీ వెతికందే ఎత్తులో అమర్చుకోవాలి. బరువైన పప్పుల డబ్బాలూ అవీ మరీ ఎత్తున పెడ్తే రోజూ అవస్థ.

సేమ్యా ఉడికించే నీళ్ళలో వో చుక్క నెయ్యి వేస్తే అంటుకు పోకుండా విడివిడిగా చక్కగా ఉడుకుతాయి

వంటయిళ్ళు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి వంట చేస్తూనే సామాన్లు ఎప్పటికప్పుడు ఎక్కడివక్కడ పెట్టేస్తే చివరికి పని పేరుకో కొదు

— కె. రా

కల్గితేనా

అసలు వాళ్ళలా నేను ఉండను. ఉండలేను. ఒకళ్ళు చెప్పినట్లు నడుచుకోవటమంటే నాకు పరమ అసహ్యం. నాన్న కూడ నన్ను 'ఇలా చెయ్యమ్మా' అని ఆజ్ఞాపించలేదు. పైగా 'నీ ఇష్టమమ్మా. ప్రాజ్ఞురాలివి. నీకెలాతోస్తే అలా చెయ్యి. నీకు అడ్డుపడేవారు ఎవరూ లేరు' అని ఎప్పుడూ అంటూండటంతో నా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు నేనే గర్వపడ్డాను. ఫలితగాం ఆ గర్వం నాలో నరనరాన జీర్ణించుకు పోయింది. అందుకే నేను ఏ మాట మాట్లాడినా అందులో దర్పం, హేళన, మేళవించి ఉంటాయి.

ఎమ్మెస్సీ యూనివర్శిటీ ఫస్టున పాసయ్యాను.

పి. హెచ్ డీకి సీటు కూడ వచ్చింది.

ఎంతో ఆనందంతో నా సామాన్లు, బట్టలు సర్దుకున్నాను. 'నేను కన్న కలలు త్వరలోనే తీరిపోతాయి ఫలాని తాసీల్దారు గారమ్మాయి ఎమ్మెస్సి, పి హెచ్. డి ఫారిన్ రిటర్న్డ్' అని అందరూ చెప్పుకుంటూంటే .. ఒబ్బ! ఆ సంతోషం మాటల్లో వివరించగలనా?

కానీ పెద్ద అవాంతరం నా కలల్ని కల్లలు చేసింది. నా ఆశల్ని అడియాసలు చేసింది. ఎల్లుండి ప్రయాణం అనగా నాన్న హార్ట్‌ఫెయిల్యూర్ అయి మరణించారు. అది నేను అనుకోని, కలనైనా తల్చుకోని అవాంతరం.

ప్రాణం ఉసూరు మంది. 'ఇంత చదువూ నిరర్థకమేనా? ఎన్నెన్ని ఆశలు పెట్టుకున్నాను? ఎన్నెన్ని ఆశయాలు మదిలో నిల్చుకున్నాను? అవన్ని కరిగిపోవల్సిందేనా?'

అమ్మ, వనజ, రామం, నాన్న శవంపై పడి నాన్నకోసం ఏడుస్తున్నారు. దూరంగా నిల్చుండి చూస్తున్న నాకు లోలోపల ఏడ్పు వస్తూంది, కానీ నాన్న కోసం కాదు హారతి కర్పూరంలా కరిగిపోతూన్న నా కలల కూర్చి.

బలవంతాన నా మనసుని నా ధ్యేయం వైపు మళ్ళించాను. పి. హెచ్.డి. అవకాశాన్ని నా బాధ్యతల కోసం 'త్యాగం' చేశాను. నేను చదివిన కాలేజీలోనే ప్రిన్సిపాల్ అత్యంత ఆదరణతో లెక్చరర్ పోస్టు నిచ్చాడు.

పి. యు. సి. లో జాయిన్ అయిన వనజని మెడిసిన్‌లో చేర్పించాలి. బి. ఎ చదువుతున్న రామం ఎమ్మే పాసై, రీసెర్చి చేసి నా కలలు సఫలం చేయాలి' ఇదీ నా ఆశయం.

ఇన్నాళ్ళూ నా పెళ్ళికోసం కలవరించిన అమ్మ ఇప్పుడు ఆ మాట ఎత్తటానికి సాహసించటం లేదు. మొదటి నుండి నాతో ముభావంగా మసలుకునే అమ్మ ఇప్పుడు పలకరిస్తే తప్ప మాట్లాడటం లేదు వనజ, రామం సరేసరి. నా ఉనికి అంటేనే వాళ్ళకి భయం. వాళ్ళలో వాళ్ళు ఎంత మాట్లాడుకున్నా నా దగ్గరికి వచ్చేసరికి టీచర్ దగ్గర స్టూడెంట్స్ విధేయత కనపర్చినట్లు ప్రవర్తిస్తారు. అలా వాళ్ళు ప్రవర్తిస్తూంటే నా మనసుకి చెప్పలేనంత హాయి—గర్వమూను. వాళ్ళు నా చెప్పు చేతల్లో ఉన్నారు. నా ఆర్థిక సంపాదన లేకపోతే వాళ్ళు నిలువలేరు. వాళ్ళని నేను పోషిస్తున్నందుకు వారు ఆ మాత్రంగా నా పట్ల గౌరవం చూపాల్సిందే! అలా అని నేనమకుంటూ ఉంటే నేనేదో గొప్పదాన్ని అయిపోయినట్లు పొంగిపోతాను మనసులో.

రోజూ వాళ్ళు పాఠాలు చదువుకునే వేళ దగ్గరకు చేరి నేను ఎంత త్యాగం చేసి, ఎంత కష్టపడి డబ్బు సంపాదించి వాళ్ళను చదువు చెప్పిస్తున్నదీ వివరించి వాళ్ళు ఎంత కష్టపడి చదవాల్సిందీ — పాసవాల్సిందీ చెప్పేదాన్ని. ఒక విధంగా అది నా దినచర్యలో ఒక భాగం అయిపోయింది. నా త్యాగాన్ని—కష్టాన్ని వాళ్ళు గుర్తించాలి. మంచి మార్కులు సంపాదించి పాసవ్వాలి. ఫలాని లెక్చరర్ తన అవకాశాల నన్నింటిని వదలుకొని, స్వయం కృషితో వాళ్ళని పైకి తీసుకొచ్చిన విషయం నలుగురూ చెప్పుకోవాలి. అప్పుడే నా మనసుకి తృప్తి, ఆనందమూను. అందుకే ఇంకా ఇంకా కష్టపడసాగాను. లెక్చరర్ పోస్ట్‌కి వచ్చేనెల జీతం కాకుండా, కొన్ని ట్యూషన్లు ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా సంవత్సరానికి రెండువేలు సంపాదిస్తూన్నాను.

ఉదయం ఎనిమిది గంటలకనగా భోజనం చేసి కాలేజీకి వెళ్తే సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఠంగున అయిదు కొట్టుంది స్నానపానాదులు ముగించుకునే సరికి ట్యూషన్ స్టూడెంట్స్ రెడీగా ఉంటారు.

# త్యాగం

వారిని వదిలించుకునే సరికి ఎంత లేదన్నా ఎనిమిది అవుతుంది. వెంటనే భోజనం చేసేసి, పుస్తకాలు ముందేసుకొని కూర్చున్న వనజకి, రామానికి నేను 'చెప్పాల్సిన మాటలు' చెప్పి ఒక్కసారి వారి చదువుని పరామర్శించి, మేడ మీది నా గది లోకివచ్చి, మరునటిరోజుకి నాలెసన్ ప్రిపేర్ చేసుకుంటాను

ఈ నాదినచర్యలో నాతో క్లోజుగా మూవ్ అయేవారు ఎవరూలేరు. కాలేజీ కొలీగ్స్‌తో పరిచయం తప్ప, స్నేహం ఏర్పరచుకోను. అక్కడున్న స్టాఫ్ మొత్తంలోకి 'యూనివర్శిటీ ఫస్ట్'న పాసయింది నేను ఒక్కదాన్నే. స్టూడెంట్స్‌తో ఎంతవరకు ఉండాలో, అంతవరకే ఉంటాను. నా డిగ్నిటీ మెయిన్‌టెయిన్ చేసికోవటం కోసం. లెసన్ సీరియస్‌గా చెప్పటం తప్పితే, ఏనాడూ సరదాగా చెప్పటానికి ఒప్పుకోను. సరదాగానూ, నవ్వుతూనూ చెప్తే వాళ్ళు అలుసు తీసుకుని క్లాసులో అల్లరి చేస్తారని నా అభిప్రాయం. నా క్లాసులో ఏస్టూడెంట్ ఏమాత్రం కేర్‌లెస్‌గా ప్రవర్తించినా తగిన పనిష్‌మెంట్ ఇచ్చి సత్కరిస్తాను. అందుకే నేనంటే నా స్టూడెంట్స్‌కి భయం.

కొంతమంది కొలీగ్స్‌కూడ నాముఖంలోకి చూసి మాట్లాడటానికి భయపడ్తారెందుకో? నాముఖం చూడగానే వారికే మనిపిస్తుందో? నేను సహజ సౌందర్యవతిని. కానీ నేను కనపరుస్తున్న అతి గాంభీర్యం నాముఖానికి వికారాన్ని పులుముతూందేమో? ఏదో పెద్ద ఘనకార్యాలని నేరవేరుస్తున్న దానిలా నామనుకి నాకే తోస్తూంటుంది. ఆ భావం నాముఖంలో ప్రస్ఫుటమౌతుందేమో? అయినా తప్పేమీ లేదే? నేను తలపెట్టింది ఘనకార్యమే నిజానికి. పి. యు. సి ఫెయిల్ అయిన వనజను మళ్ళా కాలేజీలో చేర్పించి, అన్ని సబ్జక్టులకు ట్యూషన్ పెట్టించాను. సెకండియర్ అత్తెసరు మార్కులతో పాసయిన రామానికి అంతే. వాళ్ళు ఏవిధంగానైనా నా ఆశల్ని, ఆశయాల్ని నెరవేర్చాలి

ఇంతగా చెప్తున్నా, చేస్తున్నా మరి వనజ అర్థం చేసుకోదేమిటి? ఆలోచనల నుండి తేరుకొని తేరిపార దాని ముఖంలోనికి చూశాను. అది నాకేసి చూడటానికి 'ఇదివరకులా' భయపడటం లేదు.

'పెళ్ళా?' పి. యు. సి మాత్రమే వెలగబెట్టిన నీకు పెళ్ళేమిటే?' వెక్కిరింపుగా అన్నాను, దానికేసి చూస్తూ.

రపీమని అడిగింది 'ఏం? పి. యు సి. వెలగబెట్టివాళ్ళు పెళ్ళి చేసికోరా?'

దాని ధైర్యానికి మనసులోనే ఆశ్చర్యపోయి నాలో నేనే ప్రశ్నించుకున్నాను. పి. యు. సి. చదివినవాళ్ళు పెళ్ళి చేసికోరా? ఎందుకు చేసికోరు? చేసికుంటారు. అంతకంటే తక్కువ చదువుకున్నవారు పెళ్ళిచేసుకుంటారు. అసలు చదువుకోని వాళ్ళు పెళ్ళి చేసికుంటారు కానీ బాగా చదువుకుని పెళ్ళిచేసుకున్నవారికి, చదువుకోకుండా పెళ్ళి చేసికున్నవారికి తేడా లేదూ?

'నువ్వెలాగూ పెళ్ళి చేసికోకుండా ఉండిపోయావ్. దాన్నికూడా నీలా ఉండమంటావేమిటి? ఈడొచ్చినపిల్ల గోడుకెరచి ఒడిగ నప్పుడైనా...'

'అమ్మా' పెద్దగా అరచాను, అమ్మని మాట్లాడ నివ్వకుండా. 'అప్పుడే దానికి పెళ్ళేమిటమ్మా? అది చదివిన చదువుకు ఏ ఆఫీసర్ వస్తాడనుకుంటున్నావేమిటి? అసలు కుదురుగా కూర్చుండి చదువుకోవాల్సిన వయసులో పెళ్ళి ఆలోచనలు ఏమిటమ్మా?' నా ఆశయాన్ని అవకాశం ఉండికూడ, వనజ నెరవేర్చకుండా పెళ్ళి చేసికుంటాననటం నాకు సహింపరానిదిగా తోచింది.

'నాకు నీలా పెద్ద పెద్ద చదువులు చదివి ఏవేవో ఉద్ధరించాలని లేదు చక్కగా పెళ్ళిచేసుకుని సంసారం చేసుకోవాలని ఉంది' ఖచ్చితంగ, తన నిర్ణయానికి మరి తిరుగులేనంత ఘట్టిగా చెప్పింది అది అంత కుండ బద్దలు కొట్టినట్లుగా మాట్లాడుతుందని కలలోనైనా నేను ఊహించలేదు.

మరుక్షణం నాకళ్ళు రెండూ అగ్ని గోళాల్లా మండిపడ్డాయి. 'నోర్మూయ్ నేను చెప్పినట్లు వినాల్సిందే. నువ్వు తప్పక చదివితీరాలి' నా సంపాదనమీద బ్రతుకుతున్న అది నామాట ఎందుకు వినదు.

'క్షమించక్కా! నేను చదవలేను!' లేచి పోబోతున్న దాన్ని కుర్చీలోనుండి లేవ

భుజాలుపట్టుకొని అడ్డుచేసి 'నిజంగా నీకు చదవవు?' కళ్లలో కళ్లు గుచ్చి ప్రశ్నించాను.

'నాకు చదవాలన్న దృష్టి లేదు.'

'అదే ఎందుకులేదు అని అడుగుతున్నాను' నామాటలు నాకే కర్కశంగా ఉన్నాయి.

భుజాలమీదనుండి నాచేతులు తొలగించి 'అదోలా' నావైపు చూసి 'అదేమో నాకు తెలియదు. నీలా వో త్యాగి ననుకుంటూ... వో బైరాగిలా నేను బ్రతకలేను. నాకూ కొన్ని కోరికలున్నాయి' దులపరించుకొని విసవిసా లోపలికి వెళ్లిపోయింది.

వో త్యాగి ననుకుంటూ... బైరాగిలా...

తల కొట్టేసినంత పనైంది వనజ మాటలకు.

'వేడి వేడి శనక్కాయల్— బటానీల్. అమ్మా ఏమైనా కావాలా?' వేరుశనగ కాయలు అమ్మేవాడి కేకలతో నా ఆలోచలకు స్వస్తిచెప్పాను లేచి నిల్చుని వాచీ చూసుకున్నాను. ఎనిమిది దాటింది. పార్కులో జనం చాలామటుకు తగ్గిపోయారు.

యాంత్రికంగా భోజనం ముగించి, నాగదిలో మంచంపై వాలేను. ఆరోజు ఏపనీ చెయ్యాలన్న ఉత్సాహం లేదు. అర్థం లేని ఆలోచనలతో మెదడు వేడెక్కిపోయింది

ఉండుండి వనజమాటలు గుండెల్ని కెలికేస్తున్నాయి.

వో త్యాగి ననుకుంటూ ... వో బైరాగిలా...అది ఎలా అనగలిగింది ఈమాటలు? నాలో ఆశయం అది అర్థం చేసుకుందా? ఎవరికోసం, ఎవరి బాగుకోసం నేను ఇంతగా శ్రమిస్తూంది?

నేను బైరాగినా? ఇంత త్యాగంచేసి కష్టపడుతున్న నేను బైరాగినా? నాకు మాత్రం కోరికలులేవూ? నేను మాత్రం పెళ్లిచేసికోవాలని అనుకోనూ? కాని నేను ఎందుకు ఆ ఆలోచన రానివ్వడం లేదో ఎప్పుడైనా అనుకుందా?

నిరంతరం నీకోసమూ కదూ నేను చదువూ ..పెళ్లీ... ?

కనీసం అమ్మైనా నన్ను అర్థం చేసుకుందా?

ఈ ఆలోచన తో ఎప్పుడు నిద్ర పోయానో నాకే తెలియదు.

తెల్లవారి లేచేసరికి వనజ కన్పించటం లేదని వార్త!

'నా కడుపున ఎటువంటి సంతానాన్ని ప్రసాదించేవురా భగవంతుడా!' నెత్తీనోరూ కొట్టుకుంటూ అమ్మ ఏడుపు

'వాల్లే! అపు నీ ఏడుపులు ఈసగంతి ఊరంతా తెలియాలా?' అమ్మమీద కసురుకున్నాను. ఏడుపు ముఖంపెట్టి గోడవారగా నిలబడ్డాడు రామం.

నేను ఆలోచిస్తూ నిలబడ్డాను. 'అది ఎటు వెళ్లిఉంటుంది? ఈ మహానగరంలో ఎక్కడని వెతకటం? ఎలా వెతకటం? పోలీస్ రిపోర్ట్ ఇస్తే...నలుగురిలో నగుబాటు అవుతుందేమో? కొంపదీసి నామీది కోపంతో ఆత్మహత్య చేసికోలేదుకదా! ఈ ఆలోచన రావటం ఆలస్యంగా గుండె దడదడ లాడింది.

ధైర్యం పుంజుకొని 'సైకిల్ మీద అలా చూసొస్తావేమిట్రా?' అన్నాను రామంతో బింకంగా.

వాడు నేల చూపులు చూడటం మొదలు పెట్టాడు మాట్లాడకుండా.

'ఏరా మాట్లాడవేం? నువ్వు వెళ్లొస్తావా? నేను బయల్దేరనా?' చిరాగ్గా అన్నాను.

'అది కాదక్కా! ప్లీడర్‌గారి అబ్బాయి విశ్వం, ఇదీ ప్రేమించుకున్నారే. బహుశా అతని...' గుటకలు మ్రింగుతున్నాడు

పూర్తిచేయటానికి.

అర్థం అయింది. ప్లీడర్‌గారబ్బాయా? వాడో తుంటరి వెధవ ఇది కాలేజీ మొహమైనా చూసింది వాడు ఎస్సెస్సీ పంచవర్ష ప్రణాళికలో పూర్తిచేసి ఏ ఊళ్లోనో టైపిస్ట్ ఉద్యోగం వెలగబెడుతున్నాడని వినికిడి. వాడితో ఇది పోయిందా?

'ఈ విషయం నీకు ముందే తెల్సా?' కోపాన్ని నిగ్రహించుకుంటూ అడిగాను.


తెలుసునన్నట్లు తలూపాడు వాడు.

'మరి ఎందుకు చెప్పలేదు?' ఆవేశంతో కొట్టొచ్చేదానిలా వాడి దగ్గరకు విసురుగా వెళ్లి, చొక్కాగుంజి మరీ ప్రశ్నించాను.

'అది ఎవరికీ ఈ విషయం చెప్పొద్దన్నది' కళ్లలో నీరు గిర్రున తిరుగుతూండగా సమాధానం చెప్పాడు.

చొక్కా వదిలేసి ఇవతలకు వచ్చేశాను. మనసంతా ఏదోగా ఉంది. కాలేజీకి వెళ్లాలన్పించలేదు. కానీ వెళ్లక తప్పదు. ప్రాక్టికల్స్ క్లాసులో రికార్డ్స్, డిసెక్షన్ నాకోసం ఎదురుచూస్తూంటాయి. అందుకే వెళ్లాను. ప్రతి ఒక్కరూ నాకేసి వేలు చూపించి 'అదుగో. ఆవిడే. వాళ్ల చెల్లెలే ప్లీడర్‌గారి అబ్బాయితో లేచిపోయింది.' అని చెప్పకొంటున్నట్లుగా ఎవరేం మాట్లాడుకుంటున్నా ఆ విషయం గురించే నేమో అని అనుమానం కల్గింది.

'అయినా దానికేం పాడుబుద్ధి? చక్కగా






దీర్ఘ రోగములకు
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), శోధ ళ్ళు, చెవుడు, కడుపు నొప్పి, కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులకు పోస్టు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా పి. కుమారస్వామి దేవత, టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 551
బ్రాంచి : 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17

జర్మన్ నమూనా రివాల్వరు
లైసెన్సు అక్కరలేదు.



లైసెన్సు అక్కర్లేని ఈ ఆటోమేటిక్ 50 షాట్ల పిస్టల్ మీకు రక్షణ ఇస్తుంది. మీరు దొంగలనుండి, వన్యమృగములనుండి మిమ్ము రక్షించుకొనవచ్చును. ఎక్సిబిషన్, ప్రమాణం, డ్రామా వగైరాలకు ఉపయోగపడును. ఇది ఆటోమేటిక్ పెద్ద శబ్దం, నిప్పును ఇస్తుంది. ధర రు. 25—50. వి. పి. పి. చార్జి రు. 4—50. 100 షాట్స్ ఉచితం. అదనం ప్రతి 100కి రు. 5. లెదర్ కేసు రు. 5. ఇండియా అంతటా పోస్టుపార్సిల్లో పంపబడగలదు

PARKER AGENCIES (WAP-30P)
POST BOX No 1279 Delhi-6

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భ పోషణకు, సుఖ ప్రసవమునకు

గర్భరక్షక

బలిష్ఠులకు, సంబంధ్ధ క్షయముకు

మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు, శక్తివృద్ధికి

సౌభాగ్యశుంఠి

68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధి గాంచిన ఔషధములు.

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-14.

ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.

# త్యాగం

'గ్రాడ్యుయేట్ అయిననాడు నాచేతులమీదుగా పెళ్లిచేసేదాన్ని కాదూ! దానికింత తొందరేం? ఇంత త్యాగం చేసి కష్టపడుతున్నదాన్ని ఆమాత్రం చేయలేననుకుందా?'

'ఆ వెధవాకేం ఉందని వాడితో పోయింది?'

'కొక్కిరాయిలాటి వాడి అందాన్ని చూశా?'

'జులాయి వెధవలా తిరిగినవాడి గుణాన్ని చూశా?'

'ముష్టి మాటయాక్కా రూపాయల జీతాన్ని చూశా?!'

'ఇందుకు తెగించే కాబోలు నిన్న అలా మాట్లాడింది.'

ఆలోచనలతో తల తిరిగిపోయింది. క్లాసులో పాఠం చెప్పటానికి ఏమాత్రం అనువుగా లేను. అవక తవకగా చెప్తే, స్టూడెంట్స్ దృష్టిలో చులకన అవుతానని స్లిప్ టెస్టు ఇచ్చి మౌనంగా కూర్చుండి పోయాను. రికార్డ్సు ప్రక్కకి నెట్టేసి, పూర్వం చేయించిన డిసెక్షన్ చేయించాను ప్రాక్టికల్స్ క్లాస్‌లో. సాయంత్రం వరకూ ఎలాగో ఉండి నాలుగు గంటలకు బయట పడ్డాను.

రిక్షా డబ్బులిచ్చి, ఇంటికేసి తిరిగిన నేను, ఇంటి గుమ్మానికి వేయబడిన తాళం వెక్కిరిస్తున్నట్లుగా ఫీలయ్యాము. క్షణ కాలం స్తబ్ధుగా నిలబడిపోయిన నేను ప్రక్కింటి కుర్రాడి పలకరింపుతో ఈ లోకంలోనికి వచ్చాను. 'మీ అమ్మ, తమ్ముడు మధ్యాహ్నం ఊరికి వెళ్తూ ఈ తాళం చెవి మీ కివ్వమని చెప్పివెళ్ళారు.' అంటూ తాళం చెవి నా చేతిలో ఉంచాడు.

యాంత్రికంగా తాళంతీసి లోపలికి అడుగు పెట్టాను.

ఇల్లంతా కటిక చీకటిగా ఉంది. కిటికీ తలుపుల తీసి, ఫాన్ హైస్పీడ్‌కి ఆన్‌చేసి సోఫాలో కూలబడ్డాను నీర్సంగా. ఒళ్లంతా నాకు తెలీకుండానే ఏదో అశక్తత ఆవరించింది ఒకటే ఆలోచన. వీళ్లు ఎక్కడికి వెళ్లారు? ఏ ఊరు వెళ్లారు? ఎందుకు వెళ్లారు? నాకు తెల్సినంత మటుకు మాకు దగ్గర బంధువులు ఎవరూ లేరు. నాకు చెప్పకుండా మరి ఎక్కడికి వెళ్లినట్టు?

ఆలోచిస్తున్న నాకు ఎదురుగా ఎలక్ట్రిసిటీ బోర్డు చక్కలమధ్యని తెల్లకాగితం నాలుగు మడలతో ఆకర్షించింది, నన్ను. ఒక్క ఉదుటున లేచి దాన్నందుకుని తిరిగి సోఫాలో కూలబడి ఆత్రంగా విప్పి చదవ నారంభించాను.

'అక్కయ్యా! నమస్కారం.

ఈ లెటర్ ఎలా ప్రారంభించాలి? ఏ ఏ విషయాలు నీకు తెలియజేయాలి అన్నదీ నాకు తోచటం లేదు ఏదో రాస్తున్నాను. అర్థం చేసికోగలవని ఆశిస్తున్నాను. అమ్మ ప్రేమ తప్పితే మేము ఏనాడూ నీ అభిమానాన్నిగానీ, నాన్న వాత్సల్యాన్నిగానీ ఎరగం. నాన్న నిన్ను అభిమానించి నంతగా మమ్మల్ని అభిమానించ లేదు. బహుశా నీ తెలివితేటలు, చదువు సంధ్యలే అందుకు కారణం అనుకుంటాను.

అందంలో లక్ష్మీదేవివి.
చదువులో సరస్వతివి.
తెలివితేటల్లో బృహస్పతివి.

ఇన్ని మంచిగుణాల నిచ్చిన భగవంతుడు నీకింత అహంకారాన్ని, గర్వాన్ని ఎందుకిచ్చాడక్కా? అభిమానంగా ఏదైనా పలకరించబోతే పురుగును దులపరించినట్లుగా ప్రవర్తించే దానివి అందరు అక్కలూ తమ తోబుట్టువులతో ఇలాగే మెలుగుతారా అక్కా!

నాన్న చనిపోయాక నువ్వు మరీ మారిపోయావు. మా బరువు బాధ్యతలు నీమీద పడటమే అందుకు కారణం అనుకుంటాను.

ఆ మధ్య ఫ్రెండ్సుతో సినిమాకు వెళ్లొచ్చానని, ఫ్రెండ్స్ అందరిముందు ఎలా తిట్టావో గుర్తుందా అక్కా? వయసులో ఉన్న ఏ మగవాడూ అటువంటి మాటలు పడి జీవించలేడు. కానీ నేను ఉన్నాను మర్యాద. నా ఫ్రెండ్స్ ఎంత గేలిచేశారో తెల్సా అక్కా! కాలేజీ లైఫ్‌లో ఫ్రెండ్స్, సినిమాలు, పార్టీలు అనేవి సరదాలు. ఆ లైఫ్‌లో యోగిలా నువ్వు కాబట్టి ఉండకల్గావు కాని మరెవరూ ఉండరక్కా! అందులో ఉండే మధురిమ అందుకే నీకు అర్థంకాదు స్నేహితులంటే కేవలం మనల్ని పాడు చేసే వారని నీ అభిప్రాయం కాని అది తప్పక్కా! మంచి సాంగత్యం ఉన్న ఏ వ్యక్తి చెడిపోడు. నీకున్న అభిప్రాయంతో నువ్వేనాడూ నాకు

వాకెవరూవి ఇవ్వలేదు. ఫ్రెండ్స్‌తో సినిమా లకు తిరిగిన నేను, మళ్లీ వారిని ఆవిధంగా త్రిప్పకపోతే బావుంటుందా ? రెండు మూడుసార్లు నిన్ను అడగబోయి, నీముఖం చూసి సాహసింప లేకపోయాను. ఉదయం పూట కాస్త చిన్న ఉద్యోగం ఏదైనాచేసి నాకవసరమైన డబ్బుని సంపాదించుకుందా మని ఆరాటపడ్డాను. ఈ విషయం నీకు తెలియకుండా ఉండాలనిఎంత ప్రయత్నించినా, అది వృధాయే అయింది ఆ రోజంతా నన్ను సాధించావు. నేను స్వంతంగా డబ్బు సంపా దించుకోవటం నీవు సహించలేకపోయావు. నేను పూర్తిగా నీమీదే ఆధారపడాలి నువ్వు చెప్పినట్లు వినాలి. అది నీ సిద్ధాంతం.

ఒకొక్కరోజు కళ్లలో నీరు తిరిగినంత పనై ఎప్పుడెప్పుడీ చదువైపోతుంతా? ఎప్పుడెప్పుడు నీ చెరనుండి బయటపడతానా అనుకునేవాణ్ణి. అందుకు త్వరగా అవకా శాలు కల్గించమని దేవుడికి నమస్కారాలు చేసుకునేవాణ్ణి.

పుస్తకం ముందేసుకు కూర్చుంటేనే త్యాగాన్నీ, కష్టాన్నీ వల్లెవేస్తూండే దానివి. నిజానికి నువ్వు మాకోసం చెప్పలేని త్యాగాన్నే చేశావు. మాకోసం ఎంతో కష్ట పడ్డావు. కానీ రోజూ చెప్పిందే చెప్ప టంలో మొదట కల్గిన జాలి కరిగిపోయి, ఆ స్థానంలో ఏహ్యభావం కలగటం మొదలుపెట్టింది. నీవు చేసే హితబోధతో తల మొద్దుబారిపోయింది. నీవు చేసిన త్యాగం వెనుక స్వార్థం ఉన్నది. మంచి మనసుతో త్యాగం చేసిన ఏ వ్యక్తి, తన త్యాగాన్ని, ఇన్నిసార్లు వల్లెవేసికోడు రోజూ నీ పారం వినాలంటే చెప్పలేనంత తలనొప్పి. అయినా నీ అధీనంలో ఉన్నం దుకు భరింపక తప్పలేదు.

కాలేజీ అయిపోగానే ట్యూషన్లు. గంటల కొద్దీ కాలేజీలో కూర్చొని తిరిగి ఇంటికి వచ్చేసరికి— అన్ని సబ్జక్టులకు అవసరం ఉన్నవి లేనివి అన్న తేడా లేకుండా ట్యూషన్లు పెట్టించావు, బలవంతంగా. దానితో కాలేజీలో ఏనాము అని ట్యూషన్ లోనూ, ట్యూషన్‌లో వినొచ్చు ఐని కాలేజీ లోను మొత్తానికి వినాలనే ఇంట్రస్టే పోయింది. బొమ్మల్లా క్లాసుల్లో కూర్చోటం తప్పితే వాళ్లేం చెబు తున్నారో, మేమేం అర్థం చేసికుంటు న్నామో, ఇంటిదగ్గర ఏం చేస్తు తున్నామో, పరీక్షల్లో ఏం రాస్తున్నామో మాకే తెలియని విషయం.

అంతకంటే నువ్వు ఆదరణతో, ప్రేమతో, ఆప్యాయతతో మమ్మల్ని ట్రీట్ చేసిఉంటే మాలో మార్పు ఉండి కొంత వరకైనా నీ ఆశయాన్ని నెరవేర్చగలిగే వారము.

ఎంతమంది అక్కలు తండ్రులు చని పోతే కుటుంబ భారాన్ని నెత్తిన వేసికో వటంలేదు? అందరూ నీలాగే ఉన్నారా? వారందరూ నీలాగే పాఠాలు వల్లెవేస్తు న్నారా?

నీలో జీర్ణించుకుపోయిన అహంకారం నిన్ను మంచి చెడులను గుర్తించనీయడం లేదు

నీలో నిలిచిపోయిన గర్వం నిన్నెలా మాట్లాడనివ్వాలో తెలియపరచడంలేదు.

నీ దృష్టిలో నీవు త్యాగివి.

నీవు తనకు ఇప్పట్లో పెళ్లిచెయ్యవని తెలిసి. వనజ తనదారి తను చూచుకుంది.

ఇంతవరకూ నీవు మాకు చేసిన సహా యానికి కృతజ్ఞుణ్ణి. నీలో ఉన్నగర్వం మమ్మల్ని మరక్కడ నిలవనీయడంలేదని తెలియజేయటానికి విచారిస్తున్నాను. ఇన్నాళ్లూ ఎలా ఉన్నాను అంటే కేవలం నా స్వార్థంకోసం. గ్రాడ్యుయేట్‌ని అవుతేనే గాని హోదాటి ఉద్యోగస్తుణ్ణి కాలేను అన్న విషయం తెల్సి, నా స్వార్థంకోసం నువ్వు ఏన్ని అన్నా పడిఉన్నాను. మిగిలిపోయిన పార్టుని ఏదో ఉద్యోగం చేస్తూ పూర్తి చేసికోలేకపోను. విజయవాడలో హోదాటి ఉద్యోగం వచ్చింది. ఎల్లుండి చేరమని ఈరోజు లెటర్ వచ్చింది. అందుకే వెళ్లి పోవటానికి నిశ్చయించుకున్నాను. అమ్మ నీదగ్గర ఉండటానికి ఇష్టపడటంలేదు. అందుకే ఇద్దరం వెళ్లిపోతున్నాం.

ఇట్లు,

నీ తమ్ముడిని అన్పించుకోవటానికి

అర్హతలేని

రామం!

కసిగా ఉత్తరాన్ని నలిపి ఉండచేసి తిట్టుకున్నాను. 'కృతఘ్నులు. ఇంత త్యాగం చేసి...ఇంత కష్టపడి...' ●

